www.prajasakti.com

బుధవారం 16 జులై 2025

5

పశ్చిమ గోదావరి



విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి : గోపాలన్

పాలకొల్లు: విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను ఆపాల్సిందేనని, ఎన్నికల ముందు విశాఖ ఉక్కును ప్రయివేటు పరం కాకుండా అడ్డుకుంటామని బీరాలు పలికిన నేతలు ఇప్పుడు చేతులెత్తేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఎం జనరల్‌బాడీలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ జనరల్‌బాడీలో గోపాలన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా సంవత్సరాలు గడుపుతున్నారని విమర్శించారు. టిడ్కో ఇళ్లు వెంటనే పంపిణీ చేయాలని కోరారు. మండలం కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్ కార్యకలాపాలు నివేదిక ప్రవేశపెట్టారు. సమావేశంలో టి.శ్రీనివాసరావు, సిహెచ్.సోమేశ్వరరావు, వై.అజయ్‌కుమార్, పి.సాంబశివరావు, రాము, దోర రత్నం, పురుషోత్తం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రేషన్.. పరేషాన్..!

దూరాభారంతో పేదల అవస్థలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఎండియు వాహనాల వ్యవస్థ రద్దుతో పేదలు రేషన్ సరుకులకు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఈ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కొన్ని గ్రామాల్లో మూడు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ తీసుకోవాల్సి ఉంటోంది. కనీసంగా రూ.50 వెచ్చించి ఆటోలపై వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆ సొమ్ము కూడా వెచ్చించలేని వారు కాలినడకన వెళ్లి రేషన్ తెచ్చుకుంటున్నారు. ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పర్యటిస్తున్న అధికార పార్టీ నాయకులను కార్డుదారులు దీనిపై ప్రశ్నిస్తున్నారు. పాత విధానంలోనే రేషన్ సరుకులు అందించాలని ఎక్కువ మంది మహిళలు కోరుతున్నారని ఆ పార్టీ నేతలే పరోక్షంగా చెబుతున్నారు.

మండలంలో కార్డుదారులు

ఉంగుటూరు మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో 47 ఆవాస గ్రామాలుండగా 43 చౌక దుకాణాలు ఏర్పాటు చేశారు. 25,653 కార్డులున్నాయి. వీటిలో అత్యోందయ కార్డులు 1436 కార్డుల్లో 3038 (యూనిట్స్) మంది ఉన్నారు. తెల్ల రంగు కార్డులు 24,217 కార్డుల్లో 67,913 మంది (యూనిట్స్) ఉన్నారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు 202 వచ్చాయి. వీటిలో 35 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి.

ఈ గ్రామాల్లో రేషన్ కష్టాలు

కొత్త ఉంగుటూరులో దాదాపు 95 మంది కార్డుదారులున్నారు. వీరంతా సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉంగుటూరు దుకాణం నుంచి సరుకులు తీసుకెళ్లాల్సి వస్తోంది. కార్డు పోర్టబులిటి అవకాశంతో కొందరు నారాయణపురంలో రేషన్ తీసుకుంటున్నారు. మరి కొందరు ఉంగుటూరే వెళ్లాల్సి వస్తోంది. నాచుగుంట పరిధి కొత్తగూడెం కార్డుదారులు కిలోమీటర్నుర దూరంలో ఉన్న నాచుగుంట వెళ్లాల్సి వస్తోంది. తిమ్మయ్యపాలెంలో దుకాణం నుండి కొత్తగూడెం రేషన్ కార్డుదారులు 365 మందికిపైగా సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి సురుకులు తీసుకోక తప్పడం లేదు. గొల్లగూడెంలోని రేషన్ దుకాణానికి సుమారు కిలోమీటరున్నరకుపైగా దూరంలో ఉన్న 120 మంది కొత్తగూడెం కార్డుదారులు రావాల్సి వస్తోంది. గోపీనాథపట్నం వెంకటేశ్వర కాలనీ ప్రజలు సుమారు 200 మంది రెండు కిలోమీటర్లు వచ్చి గోపీనాథపట్నం నుంచి సరుకులు తీసుకెళ్తున్నారు.

కొత్తగా రేషన్ పంపిణీ పాయింట్ తెరవాలి

రేషన్ సరుకుల పంపిణీలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా ఉండాలంటే కొత్తగా రేషన్ డీలర్లను నియమించాలి. లేదా ఈ ఐదు గ్రామాలకు అదనంగా రేషన్ పంపిణీ పాయింట్లు ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల్లో ప్రతినెలా రెండు రోజులపాటు డీలర్లతో సరుకులు ఇప్పిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే అలా ఇవ్వాలంటే డీలర్లకు అదనపు భారంతోపాటు సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. వీటన్నింటినీ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి పేదలకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా రేషన్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

త్వరలో పరిష్కారం చూపుతాం

ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు

పలు గ్రామాల్లో పేదలు రేషన్ సరుకులు తీసుకోవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సివిల్ సప్లయాస్ అధికారులతో మాట్లాడాం. దీనిపై పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ఆలోచన చేస్తున్నారు. సంబంధిత డీలర్లతో మాట్లాడి నెలలో రెండు రోజులపాటు ఆవాస గ్రామాల్లో సరుకులు ఇచ్చే విధానంపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. పేదలు ఆందోళన చెందొద్దు.

నెలలో కనీసం ఒక రోజైనా చాలు

సుధీర్, టిడిపి మండల అధ్యక్షుడు, ఉంగుటూరు

మండలంలో పలు గ్రామాల్లో రేషన్ ఇబ్బందులపై ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లాం. కనీసం నెలలో ఒక రోజైనా ఆ గ్రామాల్లో రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఏడాది సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో పలు గ్రామాల్లో పేదలు రేషన్ పంపిణీ సమస్యలనే ప్రస్తావిస్తున్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం




మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి అన్నారు. కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎపి ఎస్‌జిపిఎ) ఆధ్వర్యంలో పెన్షన్ వేలిడేషన్ ఎమాండ్‌మెంట్ రద్దు చేయాలని, పిఆర్‌సి కమిషన్ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఎలను విడుదల చేయాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరుతూ మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ ఫైనాన్స్ బిల్లు అమలు కాకుండా నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో ఎనిమిదో పే కమిషన్, మన రాష్ట్రంలో 12వ పే కమిషన్ వెంటనే నియమించాలన్నారు. ఐఆర్ 30 శాతం ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో డిఎ బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైల్వే, విమాన ప్రయాణికులకు సీనియర్ సిటిజన్ కన్సెషన్ పునరుద్ధరించాలన్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ పట్టాభి రామయ్య ధర్నాకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరీ కాలం 15 ఏళ్ల నుంచి 11 ఏళ్లకు తగ్గించాలన్నారు. పెన్షనర్లకు ఇహెచ్‌ఎస్ పరిమితి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచి, అన్ని ఆసుపత్రుల్లో అన్ని వ్యాధులకూ పూర్తి నగదు రహిత వైద్యం అందించాలన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయకుంటే మరో ఉద్యమం



భీమవరంలో మాట్లాడుతున్న బి.బలరాం



తణుకులో నినదిస్తున్న నేతలు

రౌండ్‌టేబుల్ సమావేశాల్లో సిపిఎం, ప్రజాసంఘాల నేతలు

ప్రజలపై భారం తగదు

కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

ప్రజలకు గుదిబండలా మారుతున్న అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే మరో విద్యుత్ ఉద్యమానికి నాంది పలుకుతామని ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం హెచ్చరించింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని చెప్పిన ప్రస్తుత మంత్రి లోకేష్ తిరిగి వాటినే బిగించాలని చెప్పడం సిగ్గుచేటని విమర్శించింది. స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చింది. స్థానిక సిఐటియు కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించగా కౌలురైతు సంఘం రాష్ట్ర నాయకులు బి.బలరాం మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అదానీతో స్మార్ట్ మీటర్ల ఒప్పందం చేసుకుందన్నారు. దాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం తిరిగి ఆ ఒప్పందాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయకపోతే మరో విద్యుత్ ఉద్యమం చేపట్టడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, స్మార్ట్ మీటర్ల పేరుతో భారం తగదని విమర్శించారు. స్మార్ట్‌మీటర్లు బిగించడానికి ఎవరైనా వస్తే వాటిని వ్యతిరేకించండి అని పిలుపునిచ్చారు. ఎఐటియుసి నాయకులు చెల్లబోయిన రంగారావు, టియుసిసి నాయకులు శ్రీనివాసరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మళ్లీ స్మార్ట్‌మీటర్లను బిగించి ప్రజలపై భారాలు వేయాలనే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు ఎం.ఆంజనేయులు, పట్టణ పౌర సమాఖ్య నేత ఎం.వైకుంఠరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు, పట్టణ పౌరసమాఖ్య [illegible] డి.త్రివంగారత్తాలు, రైతుసంఘం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడారు.

తణుకు: ప్రజలపై భారం మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అమరవీరుల భవనంలో అదానీ స్మార్ట్‌మీటర్లు వద్దు-ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి కేతా గోపాలన్ మాట్లాడుతూ అదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు ప్రజలకు చాలా ప్రమాదకరమన్నారు. ఎన్నికల్లో విద్యుత్ భారాలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి అధికారంలోకి వచ్చాక రూ.15 వేల కోట్లు భారం వేసిందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు వల్ల వచ్చే బిల్లు గూబగుయ్‌మంటుందన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పేదలకు ఏమాత్రం ఉపయోగం కాదన్నారు. కష్టాలు పాల్జేసే స్మార్ట్‌మీటర్లను ప్రజలు తిరస్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ.అజయ కుమారి, నేతలు గార రంగారావు, సూరిబాబు, అంబటి రామకృష్ణ, ఉషా, దున్నే నాగేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, ఎం.గంగాధర్‌రెడ్డి, టి.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ మోటార్ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - ఆచంట




ఆచంటలో మోటార్ సైకిల్ ర్యాలీ

ప్రీ పెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించకుండా ప్రజలు తిరస్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు తిరస్కరించాలని, సర్దుబాటు చార్జీలు తగ్గించాలని కోరుతూ మంగళవారం మండలంలో ఆచంట, పెద్దపేట, చెమ్మచెరువు, పైపోరా, కిందపోరా, మానేవారిపాలెం, బాలంవారిపాలెం, శేషమ్మ చెరువు, వంకతాళ్ల చెరువు, పద్మనాభం చెరువు, తూర్పుపాలెం, కోనపోతుగుంట మీదుగా మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆచంట కచేరి సెంటర్లో నిర్వహించిన సభలో గోపాలన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు స్మార్ట్‌మీటర్లు వద్దు పగలగొట్టండని చెప్పి కోర్టులో కేసులు వేసిన టిడిపి నేతలు ఇప్పుడు అవే మీటర్లను బిగింపజేస్తూ ప్రజలను మోసగిస్తున్నారన్నారు. వైసిపి వలె కూటమి ప్రభుత్వం అదానీ కోసం పని చేస్తుందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లను అంతా వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్‌రావు, నేతలు కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బత్తుల విజయకుమార్, తలుపురి బుల్లబ్బాయి, ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, గుత్తుల రంగారావు, బండి రంగారావు, గెద్దాడ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సిలు పథకాలను వినియోగించుకోవాలి

ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు పారిశ్రామికవేత్తలు కావాలి

ఎస్‌సి జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్



మాట్లాడుతున్న షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ మెంబర్ రామచందర్


ప్రజాశక్తి - భీమవరం

ఎస్‌సిల అభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో ఎస్‌సి జాతీయ కమిషన్ డైరెక్టర్ (హైదరాబాద్) సునీల్‌కుమార్‌బాబు, రామచందర్ సంయుక్తంగా మంగళవారం జిల్లాలో వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి అమలు చేస్తున్న సబ్సిడీ బ్యాంకు రుణాలు, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై గృహ నిర్మాణం, పరిశ్రమలు విద్య, వైద్య ఆరోగ్యం, రోడ్లు భవనాలు, పోలీస్, సాంఘిక సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి శాఖలవారీగా సమీక్షించారు. సమావేశానికి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ, ఎఎస్‌పి వి.భీమారావు, డిఆర్‌ఒ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒలు దాసి రాజు, ఖతిబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్లకు అనుగుణంగా నిబంధనల మేరకు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రతి అధికారి పథకం లక్ష్యాలను అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, చట్టానికి లోబడి విధులు నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడదన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పిలు జయసూర్య, విశ్వనాధ్, డాక్టర్ శ్రీవేద, ట్రెయినీ డిఎస్‌పి కె.మానస, డిపిఒ ఎన్.రామనాధ్‌రెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్.అప్పారావు, హౌసింగ్ పీడీ జి.పిచ్చయ్య, ఎల్‌డిఎం ఎ.నాగేంద్రప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు.మంగపతిరావు, జిల్లా విద్యుత్ శాఖాధికారి రఘునాథ్‌బాబు, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగలింగాచారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డిఎంహెచ్‌ఒ జి.గీతాబాయి, డిఇఒ ఇ.నారాయణ, ఐసిడిఎస్ పీడీ డి.లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

అల్లూరి మెమోరియల్ హాలు నిర్మాణానికి కృషి

మున్సిపల్ మాజీ ఛైర్మన్ గోవిందరావు

ప్రజాశక్తి - భీమవరం



గోవిందరావుకు వినతిపత్రం అందజేస్తున్న సాధన కమిటీ నాయకులు

అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు పునర్నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని భీమవరం మాజీ మున్సిపల్ ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు అన్నారు. జనసేన కార్యాలయంలో గోవిందరావుకు అల్లూరి మెమోరియల్ హాలు పునర్నిర్మాణ సాధన కమిటీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ 2018లో తాను మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు రూ.4 కోట్లతో అల్లూరి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని గుర్తు చేశారు. తర్వాత వైసిపి ప్రభుత్వం ఈ భవనాన్ని పట్టించుకోలేదని చెప్పారు. స్థానిక ఎంఎల్‌ఎ రామాంజనేయులు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ మెమోరియల్ హాలు నిర్మాణం త్వరితగతిన చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన గోవిందరావుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు కనుమూరి సత్యనారాయణరాజు, కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, బి.వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు, ఎం.ఆంజనేయులు, వడుగువెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సౌర శక్తితో శీతలీకరణ

శశి విద్యార్థులకు అంతర్జాతీయ గౌరవం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కళాశాల తాడేపల్లిగూడెం విద్యార్థులు రూపొందించిన సౌరశక్తితో నడిచే శీతలీకరణ వ్యవస్థ ప్రాజెక్టు, ఐఇఇఇ ఐఎఎస్ ఐపి సిఎస్‌డి ఇంజినీరింగ్ స్టూడెంట్ చాప్టర్ డిజైన్ కాంపిటేషన్ సౌత్ ఆసియా 2025లో విజేతగా గౌరవించినట్లు చబడినట్లు కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ ప్రాజెక్టు మూడు ఉత్తమ ఎంట్రీల్లో ఒకటిగా ఎంపికై 2000 యుఎస్ డాలర్ (లక్షా అరవై ఐదు రూపాయలు) బహుమతిని పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐఇఇఇ ఐఎఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థుల ఆవిష్కరణాత్మకతను చాటి చెబుతోందని, వారి విజయం సంస్థలోని పరిశోధన, సామాజిక బాధ్యత, స్థిరమైన సాంకేతికతపై నిబద్ధతను ప్రతిబింబిస్తుందని వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్ విద్యార్థులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు.

బూటకపు హామీల్లో చంద్రబాబు దిట్ట

ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రసాదరాజు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

బూటకపు హామీలు ఇవ్వడంలో చంద్రబాబు నిష్ణాతుడని, ప్రజలను మరోసారి ఆయనను నమ్మి మోసపోయారని ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, జిల్లా పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. రాయలంలో మంగళవారం వైసిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కూటమి ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తోందన్నారు. అధికారం చేపట్టిన ఏడాదికే కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నిరాశ ఏర్పడిందన్నారు. భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చినిమిల్లి వెంకటరాయుడు, పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి ఉమాబాల మాట్లాడగా నేతలు కోడె విజయలక్ష్మి, మేడిద జాన్సన్, కోడె యుగంధర్, కామన నాగేశ్వరరావు, గాదిరాజు రామరాజు, పాలవెల్లి మంగ, చిగురుపాటి సందీప్, ఇంటి సత్యనారాయణ, ఎంపిపి పి.జయనరసింహరాజు, జెడ్‌పిటిసి కె.నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సంతోష్‌కుమార్

ప్రజాశక్తి - నరసాపురం

ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ బాధ్యతల నుంచి డాక్టర్ ఆర్.సుప్రియ తప్పుకున్నారు. దీంతో సీనియర్ వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్‌ను మంగళవారం నియమించారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దాదాపు రెండేళ్లుగా సుప్రియ ఈ పోస్టులో కొనసాగారు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల ఆమె తప్పుకోవడంతో ఖాళీ ఏర్పడింది. సంతోష్‌కుమార్ చిన్న పిల్లల వైద్యులుగా పని చేస్తున్నారు. ఆయనను ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అభినందించారు.

ప్రభుత్వ చెరువు కబ్జా...!


ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో చెరువు



నవుడూరులో ప్రయివేటు వ్యక్తుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ చెరువు

ప్రజాశక్తి - వీరవాసరం

నవుడూరు పంచాయతీ ఆధీనంలో ఉండాల్సిన ఓ చెరువు ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. భూ రికార్డుల్లో ప్రభుత్వ చెరువు పోరంబోకుగా నమోదైంది. ఈ చెరువును తక్షణం పంచాయతీ వారు స్వాధీనం చేసుకోవాలంటూ మండల అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ చెరువు ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో ఎలా ఉందో అధికారులు విచారించి వాస్తవాలను స్పష్టం చేయాల్సి ఉంది. సర్వే నెం 155.2లో 2.5 ఎకరాల చెరువును గత పదిహేను సంవత్సరాలుగా ఓ ప్రయివేటు వ్యక్తి లీజుకు తీసుకుని చేపల సాగు చేస్తున్నట్టుగా గుర్తించారు. ఈ విషయం సదరు చెరువు సాగుదారుడిని పంచాయతీ అధికారులు అడుగ్గా తాను చెరువు యజమానికి లీజు చెల్లిస్తున్నట్టు తెలిపాడు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎకరం చెరువుకు రూ.50 వేల వరకూ లీజు చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ లెక్కన ఈ చెరువుపై సంవత్సరానికి రూ.లక్ష వరకూ రావల్సి ఉంది. ఈ చెరువు ప్రభుత్వానికి చెందినది తేలితే పంచాయతీ గత కొన్ని సంవత్సరాలుగా లక్షల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్లు తెలుస్తోంది. అయితే చెరువు హక్కుదారులుగా చెబుతున్న వారి వాదన మరోలా ఉంది. రిటైర్‌మెంట్ ఆర్మీ కోటాలో ఈ చెరువు భూమిని ప్రభుత్వం తమ కేటాయించినట్టుగా చెబుతున్నారు. వారసత్వంలో భాగంగా ఇది తమ స్వాధీనంలో ఉందంటున్నారు. దీనికి సంబంధించి ధృవపత్రాలను వారు చూపితే తప్ప అధికారులు ఇది ప్రయివేటు వ్యక్తులకు చెందినదిగా నిర్ధారించలేని పరిస్థితి ఉంది. అయితే అప్పట్లో ప్రభుత్వం ద్వారా భూమి పొందిన వ్యక్తి మృతి చెందడం చెరువు తమదంటున్న హక్కుదారులు అసలైన వారుసులా కాదా అన్న విషయం తేలితేనే వాస్తవాలేంటన్నది నిర్ధారించే అవకాశం ఉంది.



Adangal Report

జిల్లా: Westgodavari, పశ్చిమ గోదావరి | మండలం: VEERAVASARAM, వీరవాసరం | గ్రామం: NAVUDURU, నవుడూరు | Survey No:: 155-2

క్రమ సంఖ్య	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం	సాగుకు పనికి రాని విస్తీర్ణం	సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం	భూమి స్వభావం	శిస్తు (రూ.)	భూమి వివరణ	జల ధారము	ఆయకట్టు విస్తీర్ణం	ఖాతా నెంబరు	పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు)	అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు)	అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు)	అనుభవ స్వభావం	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16
1	155-2	2.0500	2.0500	0.0000	ప్ర.భూమి	0	ప్ర.భూమి	వర్తించదు	0.0000	20000500	చెరువు (చెరువు)	చెరువు (చెరువు)	2.0500	ప్రభుత్వ పోరంబోకు	

ఈ రెవిన్యూ రికార్డు ను మీ భూమి వెబ్ సైట్ నుండి ,04/07/2025 12:50 pm తేదీనా ద్వారా ప్రింట్ చేయబడినది.

The information contained made available through this web site is for information only and cannot be utilised as certified / authenticated copy for

ప్రభుత్వానికి చెందినదిగా చూపుతున్న అడంగళ్

18న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ

జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిబాబు

ప్రజాశక్తి - భీమవరం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నేతలు

భీమవరంలో ఈ నెల 18న భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ సూరిబాబు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ 18న జరిగే జిల్లా మహాసభకు జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది భవన నిర్మాణ కార్మికులు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే సిఐటియు రాష్ట్ర నాయకులు, జిల్లా నేతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పాల్గొన్నారు.

ఆచంట : భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండా సూరిబాబు అన్నారు. ఈ నెల 18న భీమవరంలో జరగనున్న జిల్లా డెల్టా బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ ఐదో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆచంటలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అమలు చేయాల్సిన అనేక క్లైములు పెండింగ్లో ఉన్నాయని వాపోయారు. కార్మికుల ఉపాధిని కాపాడాలని, ప్రమాదాలకు గురైన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, మండల నాయకులు కేతా నాగాంజనేయులు, పూసల ఏడుకొండలు, బుల్లబ్బాయి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, విఘ్నేశ్వరుడు, సత్యనారాయణ, నరసింహమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్రభుత్వంతో పాటు దాతలు కూడా ప్రోత్సహిస్తే విద్యార్థులు ఇంకా అభివృద్ధి పథంలో ఉంటారని రూనీస్ లక్ష్మీబాయి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని కృష్ణకుమారి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం భీమవరం జెఎల్‌బి మున్సిపల్ హైస్కూల్‌లోని 150 మంది బాలికలకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు దాతల సహకారంతో పంపిణీ చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణంలోని భోగేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు పుసులూరి కృష్ణమూర్తి (మంగేష్) ఆర్థిక సహకారంతో 150 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందించామన్నారు. కార్యక్రమంలో డ్రిల్ మాస్టర్ రోజా, శ్రీవిద్య పాల్గొన్నారు.

గణపవరం: విద్యార్థుల విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ తన వంతు కృషి చేస్తున్నట్లు గణపవరం లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు తెలిపారు. మంగళవారం చాణక్య కాలేజ్ విద్యార్థులకు రూ.30 వేల విలువైన పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్, నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ రవిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందచేయడం వల్ల విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కెవిఎస్ఎన్.మూర్తి, జోన్ చైర్ పర్సన్ రావూరి నాగరాజు, కె.కృష్ణాజీ, సిహెచ్ రామకృష్ణ, కాలేజ్ ప్రిన్సిపల్ పి.సూరిబాబు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసుల రాజీ

భీమవరం టౌన్: మధ్యవర్తిత్వంలో ఇరు పార్టీలకు ఆమోదయోగ్యంగా కేసులు రాజీ చేస్తామని, మధ్యవర్తిత్వం ప్రయోజనాలను కక్షిదారులకు తెలియజేయాలని భీమవరం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష అన్నారు. మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయమూర్తి హనీష మేడం అధ్యక్షతన మీడియేషన్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కక్షిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మీడియేషన్ న్యాయవాదులు హరి, స్టీఫెన్‌బాబు, విజయలక్ష్మి, ప్యానల్ న్యాయవాదులు సుధీర్, సురేష్ కుమార్, జ్యోతి, అంబేద్కర్, రవికిరణ్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి

గణపవరం: గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం మండలంలోని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎస్.కొండేపాడు, కేశవరం, ముప్పర్తిపాడు, వెంకట్రాజపురం కోమట్లపాలెం, పిప్పర గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.జేబీ శ్రీలక్ష్మి, తహశీల్దార్ వై.అప్పారావు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు అరికట్టాలని వినతి

భీమవరం టౌన్: ఇటీవల కాలంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఏ బుడస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా స్టేట్ వైస్ ప్రెసిడెంట్, బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఫౌండర్ కోనా జోసెఫ్ కోరారు. మంగళవారం భీమవరం విచ్చేసిన జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ మెంబర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వడ్లపట్ల రామచందర్, జాతీయ షెడ్యూల్ కులముల కమిషన్ డైరెక్టర్ జి.సునీల్ కుమార్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ముందుగా అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, వర్గీకరణలో కొంతమంది మాలలు, మాదిగలు వివిధ కులాల ఘర్షణలు లేవనెత్తున్నారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎస్‌సి పేటల్లో డ్రైనేజీ సదుపాయాలను మెరుగుపర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, కెసి.రాజు, గంటా సుందర్ కుమార్, బి.కమలాకర్, ప్రకాశ్, మూసయ్య, ఆదిబాబు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ సన్నిధిలో ధూళిపాల

భీమవరం టౌన్: పొన్నూరు శాసనసభ్యుడు, సంఘం డైరీ ఛైర్మన్ ధూళిపాలి నరేంద్ర, ఎపిఐఐసి ఛైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు సతీ సమేతంగా భీమవరం మావుళ్లమ్మను, గునుపూడి సోమేశ్వరస్వామి దేవాలయాలను మంగళవారం సందర్శించారు. దేవాలయ అధికారులు, అర్చకులు అధికార లాంఛనాలతో వారికి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులతో ఆశీర్వచనాలు అందించారు.

తిళ్లపూడిలో కేంద్ర బృందం పర్యటన

పాలకొల్లు రూరల్: మండలంలోని తిళ్లపూడి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం మంగళవారం పర్యటించింది. బృందానికి గ్రామ సర్పంచి నడపన శ్రీనివాసరావు ఆహ్వానం పలికారు. ఈ బృందం గ్రామంలోని ఆలయాలు, స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య పరిస్థితి, మురుగునీటి పారుదల, పచ్చదనం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కేంద్ర బృందం జిల్లా టీమ్ లీడర్ ఎం.మధుమతి గ్రామంలో వ్యక్తిగత ఇళ్లను పరిశీలించారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉందా, లేదా అని, అలాగే పరిసరాలను పరిశీలించారు. వాటితోపాటు గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ గ్లాస్ తదితర వ్యర్థాలను వేరు చేయడం, వర్మీ కంపోస్ట్ తయారు చేయడం వంటి అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం సభ్యులు టిఎన్.రవికిరణ్, జిల్లా కన్సల్టెంట్ ఎం.సంతోష్ కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ టి.మూర్తిబాబు, గ్రామ సర్పంచి నడపన శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోగులకు మందులు అందజేత

పాలకొల్లు : పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆరుగురు పేద రోగులకు రూ.30 వేల విలువైన మందులను వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మంగళవారం కొత్త కుళాయి చెరువు వద్ద అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్‌రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామ్మూర్తి, సభ్యులు జవ్వాజి కళ్యాణ్, నంబూరి గంగాపవన్, కర్రి కిరణ్‌కుమార్, ధనాని సూర్య ప్రకాష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

సేవా భావం కలిగి ఉండాలి

ఆచంట: ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని భారత జనతా ట్రస్ట్ మండల అధ్యక్షులు కోరం రమేష్‌బాబు అన్నారు. ఆచంట వేమవరం లూథరన్ చర్చి వద్ద భారత జనత ట్రస్ట్ ఫౌండర్ పారుపల్లి యేసు రత్నం అధ్యక్షతన ట్రస్ట్ సెంట్రల్ కమిటీ, ఆచంట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజల సేవార్థం, కీ.శే సాకా గ్రేసమ్మ (సరోజిని) జ్ఞాపకార్థం సాకా జయప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొత్త ఫ్రీజర్ బాక్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రస్ట్ పేరు ప్రఖ్యాతులు దశదిశలా వ్యాపింపజేయాలన్నారు. మండల అధ్యక్షులు కోరం రమేష్ బాబు మాట్లాడారు. ఆచంట మండల కమిటీ సభ్యులు, సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి

కాళ్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న చేయూతతో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని గ్రామీణ పేదలు స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి సాధించాలని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణంరాజు పేర్కొన్నారు. పెదఅమిరంలో కళాశాల సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో డిఎస్‌టి సహకారంతో ఆక్వా కల్చర్ ఇన్నోవేషన్ ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధిని మార్చడం అంశంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ జి.హరీష్‌కుమార్ వర్మ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణరాజు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎస్‌సి, బిసి బలహీనవర్గాల అభ్యున్నతికి కళాశాలల ద్వారా అందిస్తున్న సాంకేతిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపిడిఒ జి.స్వాతి మాట్లాడారు. ఎస్‌టిఐ హబ్ ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ హరీష్ కుమార్ వర్మ మాట్లాడారు. కళాశాల ఆర్అండ్‌డి డీన్ టివంశీ నాగరాజు, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ బద్రిరాజు పాల్గొన్నారు.

ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యాన
మరో 2 ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు

పాలకొల్లు : పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో 2 ఫ్రీజర్ బాక్స్‌లను ఫౌండేషన్ ఛైర్మన్, మంత్రి రామానాయుడు ఏర్పాటు చేశారు. వీటిని మంగళవారం ఫౌండేషన్ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు మాట్లాడుతూ ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా 2015లో 4 పేజర్ బాక్స్‌లను ఏర్పాటు చేశామని, వీటిని ఎక్కువ మంది వినియోగించుకోవడంతో సరిపోవడం లేదని మంత్రి రామానాయుడు భావించి మరో 2 కొత్తవి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ, రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

పలు చోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి - తణుకు

గత వైసిపి ప్రభుత్వం మోసకారి సంక్షేమాన్ని అమలు చేసిందని గ్రహించిన రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ ఆధిక్యంతో పట్టం కట్టారని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇరగవరం మండలం రేలంగిలో మంగళవారం ఇంటింటికీ పర్యటించారు. ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే 80 శాతం ఇచ్చిన హామీలను అమలు చేసినట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసాపురం: పట్టణంలోని 6, 7వ వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడారు. రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, సంకు భాస్కర్ నాయుడు, బూత్ కన్వీనర్ ఆకుల భుజంగరావు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : పట్టణంలోని 4వ వార్డు నరసయ్య అగ్రహారంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము అధ్యక్షతన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సౌరథ్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత సామాజిక పెన్షన్లు పెంచి వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు ఆరు వేలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు ప్రతినెలా 1వ తేదీన వారి ఇంటి వద్దకు వెళ్లి అందిస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము మాట్లాడారు. టిడిపి నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, ఇందుకూరి రామలింగరాజు, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమా బేగం ఎమ్‌డి షబీనా, గంధం రాధ, సునీత, మెంటే గోపి, ఉప్పులూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలి

పెనుగొండ రూరల్ : మండలంలోని దేవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వరల్డ్ యూత్ స్కిల్స్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కె.నాగూర్ వలీ మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ పాఠ్యాంశాలతో పాటు ఒకేషనల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సత్యప్రియ రామ్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ ఎడ్యుకేషన్, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లను సద్వినియోగం చేసుకుని స్కిల్స్‌ను పెంచుకోవాలన్నారు. నిజజీవితంలో వాటి అవసరం చాలా ఉందన్నారు. అనంతరం స్కిల్స్‌కు సంబంధించి క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ జి.చిరంజీవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొర్రి, వినికిడి సమస్యల వారికి ఉచిత శస్త్ర చికిత్స

ఆచంట: గ్రహణం మొర్రి, వినికిడి సమస్య ఉన్న వారికి రూ.3 లక్షలు విలువైన శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బి.కృష్ణమోహన్ తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షించి మాట్లాడుతూ ఈ నెల 21న పెనుగొండ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ఆచంట నియోజకవర్గ స్థాయి వికలాంగుల ఉపకరణాల అర్హతల నిర్ధారణ శిబిరంలో వివరాలు నమోదు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపిడిఒ సూరన్న, కార్యదర్శులు నాగబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సొసైటీల రథసారథులు వీరే..

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని మొత్తం తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్) గాను ఎనిమిది సొసైటీలకు నియామకాలు జరిగినట్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్, మండల లెవెల్ అధికారి ఎం.ఎం.రెహమాన్ మంగళవారం తెలిపారు. ఈ మేరకు పెనుమంట్ర పిఎసిఎస్‌కు ఛైర్మన్‌గా జవ్వాది సురేష్, పర్సన్స్‌గా సత్తి సత్యనంద రెడ్డి, పొన్నమండ విజయ నరేష్, జుత్తిగ సొసైటీ ఛైర్మన్‌గా వీరవల్లి రాంబాబు, పర్సన్స్‌గా గుత్తుల శ్రీను, పోతంశెట్టి వెంకట రెడ్డి నియమితులయ్యారని తెలిపారు. మాముడూరు సొసైటీ ఛైర్మన్‌గా భైరిశెట్టి దుర్గారావు, పర్సన్స్‌గా దేవ త్రిమూర్తులు, దారపురెడ్డి కృష్ణ, ఎస్ఐ పర్రు సొసైటీ ఛైర్మన్‌గా నడింపల్లి సత్యనారాయణ రాజు, పర్సన్స్‌గా వెలగల ప్రభాకరరెడ్డి, వనం వెంకట శ్రీనివాస్ నియమితులయ్యారని, పొలమూరు సొసైటీ ఛైర్మన్‌గా కండిబోయిన శ్రీనివాస్, పర్సన్స్‌గా పసుపులేటి నాగ ధనలక్ష్మి, చీపురుపల్లి ఆంజనేయులు, అలమూరు సొసైటీ ఛైర్మన్‌గా కోయ నాగ వెంకట పోతురాజు, పర్సన్స్‌గా కడలి ఏడుకొండలు, పెనుమత్స రాఘవరాజు నియమితులయ్యారని తెలిపారు. సత్యవరం సొసైటీ ఛైర్మన్‌గా మైగాపుల నాగ వెంకట శ్రీరాములు, పర్సన్స్‌గా దిగుమర్తి వేణు, కట్టా సత్యనారాయణ, కొయ్యేటిపాడు సొసైటీ ఛైర్మన్‌గా పాలా భోగేశ్వరరావు, పర్సన్స్‌గా సత్తి భామిరెడ్డి, పమ్మి సంజీవరావు నియమితులయ్యారని తెలిపారు. మండలంలో వెలగలేరు సొసైటీకి తప్ప ఎనిమిది సొసైటీలకు నియామకాలు పూర్తయ్యాయని చెప్పారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - కాళ్ల

జిల్లా విజిలెన్స్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, సిబ్బందితో కలిసి ఏలూరుపాడులోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఏలూరుపాడులోని శ్రీ వెంకట రమణ ఏజెన్సీస్‌లో ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రాజమండ్రి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ విజిలెన్స్ అధికారి ఐ.గోపాలకృష్ణ, ఎడిఎ సుంకర బుల్లిబాబు, వ్యవసాయ సాంకేతిక అధికారి కె.కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

విశాల సొసైటీ ఛైర్మన్‌గా సూర్యనారాయణ



ప్రజాశక్తి - ఉండి

ఉండి విశాల పరపతి సహకార సంఘం ఛైర్మన్‌గా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి) నియమితులయ్యారు. పాందువ్వ గ్రామానికి చెందిన సూర్యనారాయణ రాజు టిడిపి ఆవిర్భావం నుంచి 2004 వరకు టిడిపిలో క్రియాశీలకంగా ఉన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. తరువాత ఆయనను 2014లో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేనలో చేరి పార్టీలో క్రియాశీలకంగా మారారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా గౌరవించడమే కాకుండా నేడు ఉండి కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్‌గా నియమించి గౌరవించింది. దీంతో జన సైనికులు సంబరాలు జరుపుకుంటున్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

ఉండి: ఇటీవల మృతి చెందిన సీనియర్ రిపోర్టర్ ఆకుల వెంకట్ జయంతి సందర్భంగా ఉండి మెయిన్ సెంటర్లో అతని స్నేహితులు హెల్పింగ్ హాండ్స్ ద్వారా పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకట్ అందరితో సన్నిహితంగా మెలుగుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేసేవాడన్నారు. ఈ మేరకు సుమారు వంద ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. అనంతరం ఉండి మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేశారు.

సిబ్బంది బాధ్యతాయుతంగా ఉండాలి

ప్రజాశక్తి - నరసాపురం

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన విధులను గ్రామ కార్యదర్శులు, సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామనాథ్ రెడ్డి అన్నారు. కె.బేతపూడి సచివాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా ఉండేలా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి గణేశ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఛాంబర్స్‌లో డిగ్రీ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి - పాలకొల్లు

ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో 2025-26 మొదటి సంవత్సర విద్యార్థులకు డిగ్రీ హానర్స్ కోర్సులపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు విచ్చేశారు. తహశీల్దార్ వై.దుర్గా కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాసిరాజు మాట్లాడుతూ ఎంత కష్టమైన సబ్జెక్టు అయినా కష్టంగా కాకుండా ఇష్టంగా మార్చుకుని చదువుకోకపోతే జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. తహశీల్దార్ దుర్గా కిషోర్ మాట్లాడుతూ ఛాంబర్స్ యాజమాన్యం విద్యార్థులకు ఇచ్చే ఫీజు రాయితీలకు తాను ముగ్ధుడనయ్యానని తెలిపారు. కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహారావు, కళాశాల సెక్రటరీ సీతారామరాజు, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక కోర్సులు అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకుంటారన్నారు. కళాశాల ట్రెజరర్ ఆర్.ప్రవీణ్ భాను, ఛాంబర్స్ సెక్రటరీ కటారి నాగేంద్ర కుమార్, దేవరపు లక్ష్మీనారాయణ, అడబాల రమణ, నూరి భాస్కరరావు, మామిడి బాబు పాల్గొన్నారు.

పాలిసెట్ ఫైనల్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నరసాపురం

పాలిసెట్ ఫైనల్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైందని స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ కిరణ్మయి తెలిపారు. ఆన్‌లైన్ ఫీజు చెల్లించే ప్రక్రియ ఈ నెల17 నుండి 19వ తేదీ వరకూ చెల్లించవచ్చని, 18 నుండి 20 వరకూ సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆప్షన్ నమోదు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. 21న సీట్ కేటాయింపు జరుగుతుందని, సీట్ పొందిన విద్యార్థులు ఈ నెల 24లోపు రిపోర్ట్ చేయాలని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, ట్రేజరర్ త్రినాథ స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి తెలిపారు.

కోపల్లెలో 'పొలం పిలుస్తోంది'

కాళ్ల: నాట్లు వేసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించామని మండల వ్యవసాయాధికారి పి.రమేష్ నాయుడు పేర్కొన్నారు. కోపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎరువుల యాజమాన్యం, పచ్చిరొట్ట ఎరువులు జీలుగు, పిల్లి పెసర, జనుము ఉపయోగాల గురించి వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు, కంపోస్ట్ ఎరువుల వినియోగించడం వల్ల 15 నుంచి 20 శాతం వరకూ ఎరువులు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు కలిదిండి వెంకటరామరాజు, మన్నె తేజా రామ్, మండల వ్యవసాయాధికారి రమేష్ నాయుడు, వ్యసాయ సహాయకులు కె.మౌనిక పాల్గొన్నారు.

పెనుగొండ : పెనుగొండ, మునమర్రు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పంట బీమా ఆవశ్యకతపై వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులందరూ ఎకరాకు 210 రూపాయలను ప్రీమియంగా చెల్లిస్తే రూ.42,000 వరకూ బీమా పొందొచ్చని తెలిపారు. అకాల వర్షాలు, తుపాన్ల వల్ల పంట నష్టపోతే ఈ బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నారుమడుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు పశుశాఖ అధికారులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

నరసాపురం: లేసు మహిళలు వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలని లేసు ట్రేడింగ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను తులసీరావు అన్నారు. మంగళవారం ట్రేడింగ్ సెంటర్లో గురు శిష్య హస్తశిల్ప్ పరిశిక్షణ్ క్రోచెట్ లేసు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తులసీరావు మాట్లాడుతు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా లేసు ఉత్పత్తులు ఉండాలన్నారు. మార్కెట్లో వస్తున్న కొత్త కొత్త డిజైన్లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కుట్టును అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న మహిళలకు టూల్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ లక్ష్మి, అడ్డగల్ల బాబా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సర్టిఫికేట్ పోయినది

ఏలూరు జిల్లా, టి.నరసాపురం మండలం, మరియాపురం గ్రామ కాపురస్తులు యలమర్తి రీను, D/o.చిన్న ఏసుపాదం అను నా యొక్క ఒరిజినల్ SSC సర్టిఫికేట్ పోయినది. ది.5-7-2025 తేదీన నా స్వగ్రామం అయిన మరియాపురం నుండి టి.నరసాపురం జిరాక్స్ తీయించుకొనుటకు జిరాక్స్ సెంటర్‌కు మోటారు సైకిల్ పై వెళ్ళుచుండగా మే నెల 2017 రోల్ నెం.1711129695 APSWR SCHOOL FOR GIRLS జంగారెడ్డిగూడెం, నెం. గల ఒరిజినల్ SSC సర్టిఫికేట్ పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

యలమర్తి రీను, D/o.చిన్న ఏసుపాదం, మరియాపురం, టి.నరసాపురం మండలం, ఏలూరు జిల్లా. సెల్: 82470 53634

డాక్యుమెంట్ పోయినది

ఏలూరు జిల్లా, సత్రంపాడు, డోర్‌నెం.4-23రు కాపురస్తులు **ముష్టిన శ్రీనివాసరావు** కుమార్తె మున్నా బండి లక్ష్మిసాయి గారి భార్య అయిన ముష్టిన భాగ్యశ్రీ అను నేను ది.2-4-2025వ తేదీన సత్రంపాడు ఇంటి నుండి బయలుదేరి రిజిష్టరు వారి కార్యాలయము వద్ద ఫోటోస్టాట్ నిమిత్తం నాస్కూటర్‌పై వెళ్లు సమయంలో ది.25-8-2021వ తేదీన ముష్టిన కోటేశ్వరరావు గారు వ్రాసిన వీలునామా ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. సదరు వీలు నామాలో వారు రేపూడి గ్రామ ఆస్తి గురించి అప్పటివీడు గ్రామ ఆస్తులు వగైరాలు గురించి వారి అనంతరం చెందు ఏర్పాటుతో వీలునామా వ్రాసినారు. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కె.కృష్ణమాచార్యులు, అడ్వకేట్, ఏలూరు.

CHANGE OF NAME

I, **PERURI RAMACHANDRARAO** (New Name), S/o.Manikyam, Previously Called PEROORI RAMA CHANDRA RAO(Old Name), Resident of D.No.3-152/2, Kamma Vari Street, SIDHANTHAM Village, Penugonda Mandal, W.G.Dt., Pin-534326, Andhra pradesh. I have changed my name from PEROORI RAMA CHANDRA RAO (Old Name) To **PERURI RAMA CHANDRARAO** (New Name) for all practical purposes.

CHANGE OF NAME

I, **PERURI LAKSHMI** (New Name), W/O Ramachandrarao, Previously Called PEROORI LAKSHMI (Old Name), Resident of D.No.3-152/2, Kamma Vari Street, SIDHANTHAM Village, Penugonda Mandal, W.G.Dt., Pin-534326, Andhrapradesh. I have changed my name from PEROORI LAKSHMI (Old Name) To **PERURI LAKSHMI** (New Name) for all practical purposes.

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
S.O.P.No. 6/2025

మధ్యన:
1. పెన్నాడ నాగేశ్వరరావు
2. పెన్నాడ వరలక్ష్మి ...పిటిషనర్లు

మరియు

నిల్ ...రెస్పాండెంట్

పైన ఉదహరించిన గ్రంథములోని పిటిషనర్లు వారి కుమార్తె అయిన పెన్నాడ బేబీ రాజేశ్వరి V.R.O గా పని చేయుచు ఏవిధమైన లికితము రాయకుండా మరణించినందున ఆమెకు వారసులుగా ఆమె తల్లిదండ్రులు అయిన పిటీషనర్లు ఇరువురు ఆమె తాలూకు 1. ది. 28-10-2013 గా గల L.I.C పాలసీ నంబరు: 805756957 తాలూకు సొమ్ము Rs. 2,00,000/- మరియు ది. 25-03-2017 గా గల పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (PLI) నంబరు: 000001026236 తాలూకు సొమ్ము Rs. 5,00,000/- ఆయా సంస్థల నుండి పొందుటకు వారసత్వ సర్టిఫికేటును ఇప్పించమని కోరుతూ ఈ పిటిషన్‌ను శ్రీ కోర్టు వారి ముందు దాఖలు చేసినారు.

సదరు SOP 06/2025 విచారణ నిమిత్తము ది. **22-07-2025** న వ వాయిదా అయి వున్నది. అందులకు ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వున్నచో ది. **22-07-2025 వ తారీకున** పైన ఉదహరించిన శ్రీ కోర్టు వారి ముందు స్వయముగా కానీ, న్యాయవాది ద్వారా కాని **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు అయి తమ అభ్యంతరములను శ్రీ కోర్టు వారికి తెలియపర్చవచ్చును.

కొల్లి సుబ్రమణ్య శర్మ
పిటిషన్ వార్ల తరపు న్యాయవాది
తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా
తాడేపల్లిగూడెం
ది.12-07-2025
సెల్: 93469 21892
సెల్: 63017 05942

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ELURU
E.P.No.40/2023,
O.S.414/2018

Between :
Bathula Reddappa, S/o.Perayya, Eluru. ...DHR

And

Palagani Bhima lingeswara Rao, S/o.Satyanarayana, D.No. 28-1-29, SBH, Santhi Nagar, Eluru.

పై నెంబరు EP లో శ్రీకోర్టు వారు పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు అమలుకు ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు EP వాయిదా ది.01-08-2025న ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి వద్ద మీరు గాని మీ ప్లీడరు గారు ద్వారా గాని హాజరు కాగలరు లేనియెడల మీ పరోక్షంగా విచారించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

ది.10-7-2025 **కె.రాధాకృష్ణ**
ఏలూరు. అడ్వకేటు, ఏలూరు.

మహారాజశ్రీ Vవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఏలూరు
ఎం.వి.ఓ.పి.నెం.105/2025

బిట్వీన్ :
జొన్నాదుల లక్ష్మి ...పిటిషనర్
&
కదుర్ల ప్రసాదు & అదర్స్ ...రెస్పాండెంట్స్

STEPS PETITIONS FILED BEHALF OF THE PETITIONER UNDER ORDER -5 RULE 20 OF CPC

పై నంబరు గ్రంథంలో R1 శ్రీ కదుర్ల ప్రసాదు, S/o.సత్యం, డ్రైవర్ & ఓనర్, మోటార్ సైకిల్ నెం.AP39 QH 4087, R/o.H.No.20a-11-42, 46th డివిజన్, కొత్తపేట, చోదిమెళ్ళ, ఏలూరు, ఎపి. అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.22-7-25 తేది ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

బద్ది వరహాలరావు
బద్ది శిరీష, బద్ది అవినాష్
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 9440653935

CHANGE OF NAME

I, **PERURI NAGESWARARAO** (New Name), S/O Ramachandra rao , Previously Called PEROORI NAGESWARARAO (Old Name), Resident of D.No.3-151, Rice Mill Beside, SIDHANTHAM Village, Penugonda Mandal, W.G.Dt., Pin-534326, Andhra pradesh. I have changed my name from PEROORI NAGESWARARO (Old Name) To **PERURI NAGESWARA RAO** (New Name) for all practical purposes.

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టులో
O.S.No.212/2016

బిట్వీన్ :
వాదులు : చెల్లబోయిన మాధవరావు వగైరాలు
And
ప్రతివాదులు : చెల్లబోయిన సహ దేవుడు వగైరాలు
5వ ప్రతివాది : గుత్తుల జోగారావు, S/o.(లేటు) సత్యనారాయణ, సగంచెరువు, చిట్టవరం పోస్టు, నరసింహారావుపేట, పాలకొల్లు మండలం.

యీ నెంబరు దావాలోను 5వ ప్రతివాది IA.No.1072/2023 రు Order 1 Rule 10 పిటిషనులోను 5వ రెస్పాండెంటుకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినను అతను తీసుకొనక పిటిషనరును చిక్కులు పెట్టవలెననే దురుద్దేశ్యముతో కాలయాపన చేయుచున్నందున అతనికి నోటీసులు అమలు జరగనందున శ్రీకోర్టు వారు Substituted Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేసిపై 5వ ప్రతివాది /5వ రెస్పాండెంటు హాజరు నిమిత్తము **ది.1-8-2025** సం॥ము తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు వాయిదాకు సదరు 5వ ప్రతివాది స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం 10 గంటలకు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

నరసాపురం **ఎన్.ఆనందచక్రవర్తి**
ది.15-7-2025 అడ్వకేట్, నరసాపురం.
సెల్: 98491 45267

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.22/2024
in
O.S.188/2015

బిట్వీన్:
మద్దాల సత్యనారాయణ ...పిటీషనర్/వాది/DHr
మరియు
1.కవల భీష్ముడు
2.కవల లక్ష్మి అలియాస్ సీతామహాలక్ష్మి
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు/Jdrs

2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది /2వ Jdr :
కవల లక్ష్మి అలియాస్ సీతామహాలక్ష్మి,
భర్త : కవల భీష్ముడు, మహిళ, వయస్సు 42,
డోర్‌నెం.4-37, కొమ్మర గ్రామము,
గణపవరం మండలం, ప.గో.జిల్లా, ఎ.పి.

పై నంబరు గ్రంథములో శ్రీకోర్టు ద్వారా 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది / 2వ Jdr కి పలుమార్లు నోటీసులు పంపించినప్పటికిని 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది /2వ Jdr తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు Substitute ఉత్తర్వులు ప్రకారం ది.21-07-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి యెదుట 2వ రెస్పాండెంట్ /2వ ప్రతివాది/2వ Jdr స్వయంగా గాని, లాయరు గారు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
(కోర్టు వారి అనుమతితో)

కొప్పర్తి శ్రీనివాసరావు, కాళ్ళ లక్ష్మి
పిటీషనర్ /వాది/Dhr అడ్వకేట్స్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం.
ది.14-07-2025 సెల్: 9381041404

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నేను అనగా ఏలూరు జిల్లా భీమడోలు మండలం, భీమడోలు గ్రామ కాపురస్తుడను అయిన **చోడిశెట్టి సుబ్రహ్మణ్యం తండ్రి చోడిశెట్టి శ్రీరామమూర్తి** అను నాకు డిటో జిల్లా, డిటో గ్రామంలో మా తండ్రి చోడిశెట్టి శ్రీరామమూర్తి గారి స్వార్జితం అయిన స్థిరాస్తిని నా వాణిజ్యపరమైన అవసరాల నిమిత్తము గాను నాకు గిఫ్ట్‌డీడ్ రూపంలో సంక్రమించిన ఆస్తి అయ్యివున్నది. సదరాస్తి తాలూకా దస్తావేజు నెంబరు **607 / 2003**, రిజిస్ట్రేషన్ **తేదీ 5-3-2003** గల సదరు ఆస్తి ప్రస్తుతం నా పేరిట కలదు. సదరాస్తిని నేను నా వాణిజ్య పరమైన అవసరాల నిమిత్తం హైదరాబాద్‌కు చెందిన హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాణీగంజ్ బ్రాంచి వారికి తాకట్టు పెట్టి వారి నుండి **23,90,000/- (అక్షరాలా ఇరవై మూడు లక్షల తొంబైవేల రూపాయలు)** రుణం తీసుకోవడం జరిగింది. ఈ లోను పూర్తి రుణాన్ని తీర్చడానికి నేను నా పేరిట వున్న ఆస్తిని అమ్మడానికి ప్రయత్నిస్తుండగా సదరాస్తి కొనుగోలుకు వచ్చే వ్యక్తులను డిటో జిల్లా, డిటో గ్రామం కాపురస్తులు అయిన కేసిరెడ్డి లక్ష్మణరావు (లక్ష్మణ్), వర్దినీడి సత్య సాయి వెంకటేశ్వరరావు అను ఇరువురు వ్యక్తులు గత కొంత కాలంగా అడ్డుపడుతూ వారికి మా ఆస్తిలో హక్కులు వున్నట్లు కొనుగోలుదారులకు లేనిపోని మాటలు చెబుతూ సదరాస్తి అమ్మకం కాకుండా అడ్డుపడుతున్నారు. వాస్తవంగా ఇప్పటివరకు ఈ స్థిరాస్తిని నేను గానీ, నా తండ్రిగానీ, నా పిల్లలు గానీ ఇంకనూ మిగిలిన నా కుటుంబ సభ్యులు ఎవరమూ కూడా ఎవరితోనూ ఎటువంటి క్రయ, విక్రయాల గానీ ఎటువంటి ఒప్పందాలు గానీ ఏమీ చేసుకోలేదు. ఎవరికీ కూడా ఏ విధమైన అగ్రిమెంట్లు గానీ తాకట్టులు గానీ తనఖాలు గానీ కూడా చేయలేదు. అదేవిదంగా ఎవరికీ ఏ రూపంలోనూ ఎటువంటి దస్తావేజులు కూడా రాయలేదు. ఎవరైనా దీనికి వ్యతిరేకంగా వారి దగ్గర మేము రాసినట్లుగా ఏమైనా దస్తావేజులు గానీ, అగ్రిమెంట్లు గానీ ఇతరత్రా రాతపూర్వకమైన ప్రతులు ఎవరైనా ఏమైనా వారిస్తాను సారంగా సృష్టించినట్లు అయితే అటువంటి వారిపై చట్టపరంగా తగు సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. షెడ్యూల్ ఆస్తికి హద్దులు **తూర్పు :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** వర్దినీడి సత్య సాయి వెంకటేశ్వరరావుగారి స్థలం **పడమర :** ఆరు గజాల వెడల్పుగల రోడ్డు **ఉత్తరం :** వర్దినీడి సత్య సాయి వెంకటేశ్వరరావు గారి ప్లాట్ 39 స్థలం

చోడిశెట్టి సుబ్రహ్మణ్యం
శిల్పానగర్, నాగారం,
మేడ్చల్ మల్కాజ్‌గిరి
స్థలం : భీమడోలు తెలంగాణా రాష్ట్రం
తేది :15-07-2025 సెల్ : 9346209189